# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు
# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

సోమవారం, డిసెంబర్ 14, 2009

పదవ సమావేశము, సంపుటము VIII, నంబరు. 6

విరోధినామ సంవత్సర మార్గశిర బ.13

**MONDAY, THE 14TH DECEMBER, 2009**

**TENTH SESSION, VOLUME VIII, NO.6**

**23 AGRAHAYAN, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.


**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## సోమవారం, డిసెంబర్ 14, 2009

### విషయ సూచిక

1. ప్రకటన :
విషయం: శాసన పరిషత్ సమావేశాల ప్రత్యక్ష ప్రసారం – గురించి.

2. సభా కార్యక్రమం :
విషయం : వాయిదా తీర్మానాలు – ప్రత్యేక రాష్ట్రం – గురించి.

3. పదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక :
విషయం : 7-12-2009 నుండి 4-12-2009 వరకు.

4. ఛైర్ నుండి విజ్ఞప్తి :

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2009, డిసెంబర్ 14 వ తేది, సోమవారం**
పదవ సమావేశపు ఆరవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ప్రకటన

విషయం: శాసన పరిషత్ సమావేశాల ప్రత్యక్ష ప్రసారం గురించి

MR.CHAIRMAN: I am to announce to the House that the Live Telecast of the proceedings of the Andhra Pradesh Legislative Council will take place at 10.00 A.M. from today i.e. Monday, the 14th December, 2009. Output for all T.V. Channels are arranged in the Media Point of the Legislative Council Buildings.

సభా కార్యక్రమం

విషయం : వాయిదా తీర్మానాలు అనుమతి గురించి

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : సర్ మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము.

MR. CHAIRMAN: I have received four adjournment motions for discussion given by Sri Dadi Veerabhadra Rao, Sri Puvvada Nageswara Rao, Sri Rudraraju Padma Raju, and Sri Shaik Hussain.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, రాష్ట్రంలో చాలా అసాధారణమైన పరిస్థితులు నెలకొన్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : నాకు కూడా కొన్ని లెటర్స్ వచ్చాయి.

శ్రీ వై.ఎస్. వివేకానంద రెడ్డి (కడప) : సర్, రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ పరిస్థితులనుబట్టి ఎడ్జర్నమెంట్ మోషన్‌ను అలా చేసి దాని మీద డిస్కషన్‌ను జరగనివ్వండి. జరిగిన సంఘటనలపై అటు కోస్తా ఆంధ్రలో కాని, ఇటు రాయలసీమలో కాని, స్పాంటేనియస్‌గా రియాక్షన్లు వచ్చాయి. అది ప్రజల దృష్టికి తీసుకెళ్లకపోతే మన ఉనికికి అర్థం ఏముంది?

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ప్రత్యేక తెలంగాణా అని కేంద్ర ప్రభుత్వం అనౌన్స్ చేసిన తరువాత అటు ఆంధ్రలో కాని, ఇటు రాయలసీమ ప్రాంతాలలో కాని అలజడి ప్రారంభమైంది. అదే విధంగా తెలంగాణా ప్రాంతంలో అలజడులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటి మీద పేపర్లన్నిటిలో కూడా వస్తున్నది. రాష్ట్రంలో రాజకీయ సంక్షోభమే కాకుండా రాజ్యాంగ సంక్షోభం కూడా ఏర్పడే పరిస్థితులు వచ్చేలా కనపడుతున్నాయి. 1973లో ఆనాడు వచ్చిన ఉద్యమంలో మీరు చురుకైన పాత్ర వహించారు. ఆనాడు

ఏర్పడిన రాష్ట్ర హైపవర్ కమిటీకి మీరు కన్వీనర్‌గా కూడా వున్నారు. అటువంటి సమయంలో రాష్ట్రంలో వున్న ప్రభుత్వాన్ని సూపర్‌సీడ్ చేసి రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది, ఆ రాష్ట్రపతి పాలన వున్న సంవత్సర కాలంలో ఇక్కడ ప్రత్యేకమైన పరిస్థితులు రావడం జరిగింది. తరువాత ఆ సమస్యలను కూడా పరిష్కరించడం జరిగింది. అందులో మీరు ప్రధానమైన పాత్రను పోషించారు. ఆ విధంగా నార్మల్సీకి పరిస్థితి వచ్చింది.

శ్రీ కె. యాదవ్ రెడ్డి : అంటే మీరు ఇప్పుడు ప్రెసిడెంట్ రూల్ కావాలంటున్నారా ?

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, అటువంటి పరిస్థితులు ఇప్పుడు రాకుండా చూడమని కోరుతున్నాను.

(ఆ దశలో మైక్ కట్ చేయబడింది)

(సభలో తీవ్ర అంతరాయం)

నేను మాట్లాడుతుండగానే ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా అని ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతుండడం చాలా దురదృష్టం .

(తెలుగుదేశం సభ్యులు ' వెల్ ' లోకి వచ్చారు)

(తిరిగి అంతరాయం)

ఉ. 10.10

('వెల్' వద్ద ఉన్న సభ్యులు మా అభిప్రాయాలు సభలో వినిపించరా? లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతూ ఉంటే ఇది ఏమిటి అంటూ, మాట్లాడసాగారు)

(అంతరాయం)

(శ్రీమతి నన్నపనేని రాజకుమారి తెలుగుతల్లిని అగౌరవ పరచడం ఏమిటని మాట్లాడసాగారు)

(అంతరాయం)

(ఈ సందర్భంలో గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కొందరు వెల్ వద్దకు చేరుకున్నారు. )

మిస్టర్ ఛైర్మన్: మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

( అనంతరం 'వెల్' వద్ద ఉన్న సభ్యులు తిరిగి తమ తమ స్థానాలలోకి చేరుకున్నారు )

మిస్టర్ ఛైర్మన్ :నేను అందుకే లైవ్ టెలికాస్ట్ వద్దని అన్నాను. సుబ్బారెడ్డిగారూ అందరూ కూర్చోండి. మీరు అందరూ కూర్చున్న తరువాత నేను మాట్లాడతానంటారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపురం, కర్నూలు) : అధ్యక్షా, మేము లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడుతున్నాము.....

(అంతరాయం)

శ్రీ ఎన్. రాజలింగం (అసెంబ్లీ) : తెలంగాణా గురించి........

మిస్టర్ ఛైర్మన్ : రాజలింగంగారూ, మీరు కూడా కూర్చోండి. నో మైక్.....

(అంతరాయం)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మేము లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడుతున్నాము. తెలంగాణా గురించి మాట్లాడడం లేదు. మేము తెలంగాణా గురించి మాట్లాడడం లేదు....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఎందుకు అంత ఆవేశం? ఒకరు మాట్లాడిన అనంతరం ఇంకొకరు జవాబు ఇవ్వడం, ఇక్కడ సభాపతి ఉన్నారు, పెద్దలున్నారు. ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. మళ్లీ మాట్లాడడం ఏమిటి? వాతావరణం ఎలా ఉందంటే....

(అంతరాయం)

ఉన్న పది మంది కూడా మాట్లాడలేని పరిస్థితిలో ఉంది. అవునా? ఎవరేమీ చెప్పినా వినడానికి ఓపిక లేదు. ఇటువంటి పరిస్థితిలో చర్చ ఏమి జరుగుతుంది? వారు ఏదో అంటారు. ఇంకొకరు మాట్లాడతారు. వారు లేస్తారు, వీరు లేస్తారు. అభిప్రాయం మాత్రం ఒకటే. ఏదో విదంగా, ఈ పరిస్థితిని ఏ విధంగా సరిదిద్దాలని ఉంది. How to come down from the situation? How to stop the destruction? How to save the property of the people? How to protect the lives of the people? మాట్లాడుతూ ఇవి చెప్పారు. అందరూ అదే చెప్పారు. ఇక్కడకు వచ్చేవరకు మీరిక్కడ చెబుతున్నారు. లోపలికి వెళితే ఏమి చేస్తారని అన్నాను. ఏమి చేయము అన్నారు. మళ్లీ మొదటికే వచ్చింది.

(అంతరాయం)

మనం ఏదో డిస్కస్ చేసుకొని, బయటకు వెళ్లేబదులు ఏమయినా మాట్లాడదామంటే ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి ఒక నిర్ణయానికి వద్దాము. ఎటువంటి ఆవేశాలు, మాటలు లేకుండా చేసేది ఏదయినా, పద్ధతి ప్రకారంగా చేసి సభను జరుపుకుందామా, వాయిదా వేద్దామా, వాయిదా వేస్తే, నిరవధికంగా వేద్దామా, ఏమి

చేద్దాము, చర్చ అయితే దేని మీద చర్చ అనేది ఫ్లోర్ లీడర్స్‌తో కలిసి ఏ విధంగా చేస్తే బాగుంటుందని మాట్లాడుకుందాము.

శ్రీ కె. యాదవ్ రెడ్డి (అసెంబ్లీ) : ఫ్లోర్ లీడర్స్‌తో కాదు....

శ్రీ బి. మోహన్‌రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా.....

(అంతరాయం)

MR. CHAIRMAN: I have got your point. ఆల్‌మోస్ట్ అందరూ కూర్చుందాము. ఫ్లోర్ లీడర్స్, సభ్యులు కూడా ఉంటారు. సభలో ఉన్న సభ్యులూ ఉంటారు. మాట్లాడి చేద్దాము. ఏమి చేసినా కుడా ప్రశాంతంగా చేద్దాము. ఒక నిర్ణయం తీసుకుందాము తప్ప వేరేది లేదు. Now, I will adjourn the House and meet with all of you in my Chamber. Now, the House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 10.15 A.M.)

ఉ.11.00

(THE HOUSE RE-ASSEMBLED AT 11.02 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేస్తున్న...

MR. CHAIRMAN: No statement. Nothing on record.

(Interruption)

No mike....

(Interruption)

Please...no mike...

(Interruption)

I am not allowing. No mike.

(Interruption)

I am not allowing....

(Interruption)

please sit down.....

(Interruption)

Tippeswamy garu, please sit down.....

(Interruption)

Mohan Reddy Garu, please sit down.....

(Interruption)

Nageshwara Rao Garu, please sit down....

ఇప్పుడు నా ఛాంబర్‌లో లీడర్స్ ఆఫ్ ది అపోజిషన్ శ్రీ దాడి వీరభద్రరావు గారు, పువ్వాడ నాగేశ్వరరావు గారు, మిగతా సభ్యులందరూ చెప్పిన మీదట తీసుక్ను నిర్ణయం ప్రకారం .. ఈ పరిస్థితులలో సభ సజావుగా జరగడం కష్టం కాబట్టి ఒక అపీలు చేస్తున్నాను.............................

(అంతరాయం)

<u>పదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక **(7-12-09 నుండి 14-12-09 వరకు)**</u>

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Council sat | : | 06 |
| 2. | No. of Hours for which the Council worked | : | 12 Hrs. 55.Mts. |
| 3. | No. of Starred Questions answered orally | : | 35 |
| 4. | No. of Supplementaries | : | 98 |
| 5. | No. of Speeches made by the Members | : | 04 |
| 6. | No. of Short Discussions taken up | : | 01 |

PARTY POSITION AS ON 14.12.2009

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | : | 37 |
| 2. | Telugu Desam Party | : | 16 |
| 3. | Telangana Rashtra Samithi | : | 02 |
| 4. | Communist Party of India (Marxists) | : | 01 |
| 5. | Communist Party of India | : | 02 |
| 6. | All India Majlis Ittehad-Ul-Muslimeen | : | 01 |
| 7. | Progressive Democratic Front | : | 07 |
| 8. | Democratic Peoples Front | : | 03 |
| 9. | Independents | : | 06 |
| 10. | Nominated | : | 12 |
| 11. | Vacant | : | 03 |
| | Total | : | 90 |

<u>విజ్ఞప్తి</u>

MR. CHAIRMAN: The House resolves and makes an appeal to all sections of people and leaders in the State to maintain peace all over the State and calm down the disturbances to enable the State Administration to function normally and regularly. Further, this House appeals to all the Ministers and Legislators to play their role to calm down the agitation, prevent destruction of public and private properties, protect the lives of the people and help to reduce the emotions of the students, youth and all leaders and restore normalcy for peace and stability. To enable the above process, I adjourn the House sine die, with the consent of the House under rule 27 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council.

(The House then adjourned sine die at 11.07 a.m.)